జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 13 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

రేస్ కళాశాలలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం

# హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్..

**నిందితుల వద్ద నుండి 6 గ్రాముల బంగారు ఆభరణాలు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.. అడిషనల్ ఎస్పీ జి.రమేష్**

నల్లగొండ కేశరాజుపల్లి శివారులో సంచలనం సృష్టించిన బోథ్ సాయి కుమార్ కిరాతక హత్య కేసును జి ల్లా పోలీసులు కేవలం 4 రోజుల్లోనే ఛేదించారు. రూ. 30 వేల అప్పు వి వాదమే ఈ ఘోరానికి కారణమని తేల్చారు. అడిషనల్ ఎస్పీ జి. ర మేష్, ఈ కేసు వివరాలను మీడియా కు వెల్లడించారు.




2 లో..

## పోచంపల్లిలో మెగా జాబ్ మేళా.. ఉద్యోగం కోసం యువతకు సువర్ణావకాశం..



**భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని ధరణి డైరీ ఆవరణలో శుక్రవారం ఇంద్రియాల మాజీ సర్పంచ్ బండి కృష్ణ సౌజన్యంతో, ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో 500 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు పోచంపల్లి మండలానికి చెందిన యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రేణుక, మచ్చ నర్సింహ, బీమాగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొని అభ్యర్థులకు అవసరమైన సూచనలు అందించారు. ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు యువతకు పిలుపునిచ్చారు.

## పాముకాటుతో పాడి ఆవు మృతి

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన బండ రమేష్ పాడి ఆవు తన వ్యవసాయ బాయి దగ్గర వేప చెట్టుకు కట్టేయడంతో శుక్రవారం తచుపాము కుట్టడంతో పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.



గమనించిన స్థానికులు పాడి రైతు రమేష్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఆవు దగ్గరికి వచ్చి చూసేసరికి ఆవు మృతిచెందగా ఒక్కసారిగా గుండెలు గుబులుమన్నాయి. పాడి ఆవు వ్యయం విలువ లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పాడి రైతు కోరుతున్నారు

## సాగర్‌లో ఎస్పీఎఫ్ 5కే రన్

**ఒత్తిడిని జయించేందుకు స్పెషల్ రన్ - అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు**



2

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్ ..... స్పందించిన అధికారులు....

**మోతె జూన్ 12 ( ప్రజా జ్యోతి ):**

మోతె మండల పరిధిలోని ఉర్లు గొండ - సర్వారం రహదారి ప్రక్కన పైపు లైన్ పగిలి ఉండడంతో ప్రజా జ్యోతి పత్రిక సంచిక లో, మిషన్ భగీరథ పైపులైన్ పలిగి వృధాగా పోతున్న త్రాగునీరు, అనే కథనానికి ఆ శాఖకు సంబందించిన అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య ను వెంటనే అరికట్టి నందుకు గ్రామస్తులు, రైతులు, వాహనదారులు,ఊపిరి పీల్చుకున్నారు.ప్రజా సమస్యలను వెతికి బయటకు తీసే ప్రజా జ్యోతి దిన పత్రిక కు సంబంధిత అధికారులకు గ్రామస్తులు, రైతులు,వాహనదారులు,కృతజ్ఞలు తెలిపారు.





ప్రజాజ్యోతి

మిషన్ భగీరథ పైపులైన్ పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు...!

# రేస్ కళాశాలలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం

**కోదాడ టౌన్,జూన్ 12 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని రేస్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐ సుధీర్ కుమార్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగర్‌లో ఎస్పీఎఫ్ 5కే రన్

## ఒత్తిడిని జయించేందుకు స్పెషల్ రన్

## – అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు

**నాగార్జునసాగర్ జూన్ 12 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భారీ 5కే రన్ నిర్వహించారు,ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్



స్వాతిలక్రా,జోన్ డిఐజి మాధవరావుల సూచనల మేరకు ఈ రన్ చేపట్టినట్లు అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు తెలిపారు.స్థానిక పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద ప్రారంభమైన ఈ పరుగు డౌన్ పార్క్ వరకు ఉత్సాహభరితంగా సాగింది.విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిం చేందుకు,ఆరోగ్యాన్ని,కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు,ఇందులో భాగంగానే పరుగు ముగిసిన అనంతరం యోగాసనాలు,వివిధ రకాల వ్యాయామాలు చేయించారు.ఈ ఫిట్‌నెస్ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడు,సబ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు,రఘు బాబు,అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు అహ్మద్,యూసుఫ్, పుల్లయ్య,రవీందర్ మరియు సాగర్ డ్యాం,జెన్కో ఎస్పీఎఫ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్..

## నిందితుల వద్ద నుండి 6 గ్రాముల బంగారు ఆభరణాలు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం..

## అడిషనల్ ఎస్పీ జి.రమేష్



నల్గొండ క్రైమ్ జూన్ 12,(ప్రజాజ్యోతి ): నల్లగొండ కేశరాజుపల్లి శివారులో సంచలనం సృష్టించిన బోథ్ సాయి కుమార్ కిరాతక హత్య కేసును జి ల్లా పోలీసులు కేవలం 4 రోజుల్లోనే ఛేదించారు. రూ. 30 వేల అప్పు వి వాదమే ఈ ఘోరానికి కారణమని తేల్చారు. అడిషనల్ ఎస్పీ జి. ర మేష్, ఈ కేసు వివరాలను మీడియా కు వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు..ఈ హత్య కేసులో నిందితులు ఫుర్ఖాన్ మహేష్, ఆరిఫ్,యూపీకి చెందిన చీరల వ్యాపారులు, ప్రస్తుతం బొట్టుగూడెం నివాసితులు ముందస్తు ప్లాన్తో సాయికు మార్న్ కేశరాజుపల్లి శివారులోని ఓ వెంచర్ కి పిలిపించారు. అక్కడ సాయి కుమార్ తో మద్యం తాపించారు. అతను మత్తులోకి జారుకోగానే సిమెంటు రాయితో తలపైకొట్టి, ముఖం చిత్తుచిత్తుచేసి అతికిరాతకంగా అంతమొందించారు. హత్య తర్వాత సాయి కుమార్ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు, సెల్ఫోన్ను దోచుకుని నిందితులు విజయవాడకు పారిపోయారు. విజయవాడలో దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు నిందితులు ప్రయత్నిస్తుండగా నల్లగొండ పోలీసులు సాంకేతిక ఆధారంగా వారిని వెంబడించి పట్టుకున్నారు.ఇదిలా ఉండగా నిందితుల నుంచి బంగారు తాయెత్తు, బంగారు ముక్కుపుడక, బంగారు చెవికమ్మ మృతుడి సెల్ ఫో న్, పోలీసులకు అభినందనల జల్లు జిల్లా ఎస్పీ శ రత్ చంద్ర పవార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన మూడు ప్రత్యేక బృందాలు గా డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో అత్యంత వేగంగా ఈకేసు ను ఛేదించాయి. కేవలం నలుగు రోజుల్లోనే నిందితులను ప ట్టుకున్న తిప్పర్తి ఎస్సై శంకర్, రూరల్ ఎస్సై సైదాబాబు, ఏ ఎస్ఐ అఫ్జల్ మరియు పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా యాదాద్రిని తీర్చిదిద్దాలి



**భువనగిరి, జూన్ 12(ప్రజా జ్యోతి న్యూస్):**

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా ప్రకటించుకునే లక్ష్యంతో అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై అమలులో ఉన్న చట్టాలు, విధించే శిక్షల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా స్కోప్ ఎన్‌జీఓ రూపొందించిన బాల కార్మిక చట్టాలు, శిక్షలకు సంబంధించిన పోస్టర్లు, గోడపత్రికను ఆవిష్కరించారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్య యొక్క ప్రాధాన్యత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ శైలజ, ఏఎల్ఓ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి, న్యాయ సహాయ న్యాయవాది ఎన్. రాజశేఖర్, స్కోప్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ సోమ నర్సయ్య, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది యశోద, హర్ష, డీసీపీయూ, చైల్డ్‌లైన్, సఖి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రామచంద్రానగర్‌లో పెరిక కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం..



## ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో సన్మానం

## ఆకట్టుకున్న చిన్నారి శ్రీవర్తిక నృత్య ప్రదర్శన

**చిలుకూరు, జూన్ 12,ప్రజా జ్యోతి:**

చిలుకూరు మండల పరిధిలోని రామచంద్రానగర్ గ్రామంలో తొలి తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ) ని ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తొలి పెరిక కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో వెనుకబడిన పెరిక కులస్థుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తానని భరోసా ఇచ్చారు. కులంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించేందుకు, విద్యార్థుల ఉన్నత చదువులకు కార్పొరేషన్ ద్వారా అండగా ఉంటామన్నారు. ఎలాంటి తరతమ బేధాలు, రాజకీయాభిప్రాయాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా ప్రత్యేక నిధుల కేటాయింపునకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కుల బంధువులందరినీ ఏకం చేసి, వారి సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతానని డీవీ వివరించారు. సభాధ్యక్షులు రామారావు మాట్లాడుతూ.డీవీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి దొంగరి కృష్ణకుమారి, ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి సభ్యులు, పాయిలీ రమేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, కార్యక్రమంలో చిన్నారి రామినేని శ్రీవర్తిక చేసిన నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలి

## బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా



**కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా లో కేటాయించిన లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు జల్లా జనార్ధన్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గడిచిన రెండున్నర ఏళ్లలో నిర్మాణం పూర్తిగా వచ్చిన ఇళ్ళను పేద ప్రజలకు అందజేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండు ప్రభుత్వాల తీరుతో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది పేద ప్రజలు ఎండకు ఎండి వానకు తడుస్తూ దుర్భర జీవితం జీవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరచి అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునగాల శ్రీనివాస్, చిలుకూరి శ్రీను, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, పైడిమర్రి సతీష్, కనుమర్లపూడి శ్రీహరి, కుదుమురి ఈశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ అధికారులను కలిసిన సామిల్ అసోసియేషన్ ప్రతినిధులు

## పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

**కోదాడ టౌన్, జూన్ 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ సామిల్ టింబర్ డిపో అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో అటవీ శాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమల్లు నరసింహచారి నేతృత్వంలో ఫారెస్ట్ రేంజర్ ఆదిత్య, సెక్షన్ ఆఫీసర్ ఖదీర్ లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ?ఈ సందర్భంగా సామిల్స్ నిర్వహణ, అటవీ శాఖ నిబంధనలు, లైసెన్సుల పునరుద్ధరణ తదితర అంశాలపై అధికారులతో ప్రతినిధులు చర్చించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి వ్యాపారాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరు వేణు, కోశాధికారి గొల్లపల్లి బాలకృష్ణ, గౌరవాధ్యక్షులు గొల్లపల్లి అనిల్,గౌరవ సలహాదారులు పమ్మి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.




# భయాందోళనకు గురి చేస్తున్న గ్రామ సింహాలు

**-గుంపులు గుంపులుగా గ్రామ సింహాలు**

**-వీధి కుక్కలు కరిస్తే రేబీస్ వ్యాధి బారిన పడే ప్రమాదం**



నాంపల్లి, జూన్ ,12(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ సెంటర్లో, వివిధ కాలనీ పరిసరాల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ప్రధాన రహదారులు, వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్నాయి. రహదారులపై గుంపులుగా సంచరిస్తుండడంతో ఎక్కడ తమపై దాడి చేస్తాయోనని చిన్నారులు, వృద్ధులు, మహిళలు, ప్రజలు, భయాందోళనకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్ళే ప్రయాణికులు రహదారిపై ప్రయాణిస్తుంటే వాహనాల వెనుకాల కుక్కలు పరిగెత్తి భయానికి గురి చేస్తున్నాయి. రహదారిపై కుక్కల గుంపులను చూసి భయపడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. గ్రామాన్ని రక్షించేది గ్రామ సింహాలే అంటారు. గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యువు గ్రామ సింహాలుగా మారుతున్నాయి. మనుషులపై దాడులకు దిగుతున్నాయి. గుంపుగా ఉన్న కుక్కలను తరిమి కొడదామనుకుంటే ఎక్కడ తమపై దాడి చేస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. వీధి కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఈ మధ్యకాలంలో నాంపల్లి, గట్లమల్లెపల్లి మరియు పలు చోట్ల మనుషులను కరిచాయి. వీధి కుక్కలతో చాలా అప్రమత్తంగా ఉండాలని, అశ్రద్ధ వహించొద్దని వైద్యాధికారులు సూచించారు. కుక్కల బెడద నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలని మంత్రికి వినతి

**మోత్కూరు, జోన్ 12 (ప్రజా జ్యోతి):**

దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బుషిపాక గణేష్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం రెండో విడత దళిత బంధు పథకం లో భాగంగా ప్రతి లబ్ధి దారునీ బ్యాంకు ఖాతాలో 3 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జమ చేసిన కొన్ని రోజులకి 2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం ద్వారా జిల్లా కలెక్టర్లు బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ చేశారని తెలిపారు. 28/01/2025 రోజున రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్లకు ఆర్డినెన్స్ జారీ చేశారని తెలిపారు. ఆర్డినెన్స్ ను కొన్ని జిల్లాల కలెక్టర్లు మాత్రమే సక్రమంగా అమలు చేశారు కానీ, యాదాద్రి జిల్లా కలెక్టర్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ రెండున్నర సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ మంత్రికి వివరించడం జరిగిందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి జూన్ నెల చివరిలోగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని చెప్పారు.మంత్రి ని కలిసిన వారిలో ఈ.నాగరాజు, ఇరుగు లక్ష్మణ్ వంగాల పవన్, పోలేపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు పెద్దవాగు బ్రిడ్జిని వెంటనే వెడల్పు చేయాలి

**ఆలేరు జూన్ 12 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పెద్దవాగుపై ఉన్న శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి స్థానంలో తక్షణమే నూతన వెడల్పైన బ్రిడ్జిని నిర్మించి, తగిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ (డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గౌరవనీయులైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, అలాగే గౌరవనీయులైన ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య కి ఈరోజు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చెన్న రాజేష్ మరియు ఆలేరు పట్టణ అధ్యక్షులు వడ్డేమాన్ విప్లవ కుమార్ మాట్లాడుతూ... ఆలేరు పెద్దవాగుపై బ్రిడ్జిని నిర్మించి చాలా సంవత్సరాలు దాటిపోవడం వల్ల ప్రస్తుతం అది పూర్తిగా శిథిలావస్థకు చేరి అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి చాలా ఇరుకుగా ఉండడం వలన దీనిపై నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతున్నాయని, దీనివల్ల స్థానిక వ్యాపార సముదాయాలకు, చుట్టుపక్కల గ్రామాల వ్యవసాయ రంగానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. బ్రిడ్జికి అవతలి వైపు ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్, ప్రభుత్వ ఆసుపత్రి మరియు ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లే వందలాది మంది ప్రజలు, రైతులు, గర్భిణీలు, రోగులు నిత్యం తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఈ బ్రిడ్జిని దాటాల్సి వస్తోందని వారు తెలిపారు. ఈ బ్రిడ్జిపై ఇప్పటి వరకు అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల వల్ల ఎంతో మంది తీవ్రంగా గాయపడి వికలాంగులుగా మారారని, మరికొందరు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని గుర్తుచేశారు. సమస్య తీవ్రతను గుర్తించి త్వరితగతిన నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరగాడి పృథ్వి కుమార్, యాసారం ప్రసాద్, హరిష్ చారి, మాదాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అన్నదాని కార్యక్రమం



**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డం సిద్ధులు అమ్మ గడ్డం చెండమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం సిద్ధులు మాట్లాడుతూ అమ్మ వర్ధంతిని పురస్కరించుకొని నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేయడం నాకు ఎంతో సంతోషం ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాడ నాగరాజు, బెదరపోయిన శంకరయ్య, దాసరి ఆంజనేయులు, గుర్రాల బాలరాజు, మాటూరి నరసింహులు, డేగల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, ఆరె మల్లేష్ గౌడ్, ప్రొద్దూటూరి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళలకు చట్టాలపై అవగాహన

**ఆత్మకూర్ (ఎం), జూన్ 12 (ప్రజా జ్యోతి):**



ఆత్మకూర్ మండలంలోని మండల సమాఖ్య భవనంలో శుక్రవారం రోజున "మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ" ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం నరసింహా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ బాల కార్మికుల చట్టం, మహిళా చట్టాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే సమాచార హక్కు చట్టం, ఉచిత న్యాయ సహాయం టోల్ ఫ్రీ నంబర్ 15100 గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మండల న్యాయ సేవా అధికార సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించి, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరసింహ, సంఘ బంధం అధ్యక్షులు పల్లవి, రజిత, మానస, సరిత, ఐలమ్మ, ఇంద్రజ, కల్పన, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# “ఫ్లెక్సీలో ఫోటో గొడవ”

## సమావేశం నుంచి అలిగి వెళ్లి పోయిన చైర్మన్ బాలమణి

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని దినేష్ గార్డెన్లో శుక్రవారం ఉమ్మడి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు హాజరైనారుఅయితే సమావేశ వేదిక ఫ్లెక్సీ పై ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజాన బాలమణితోపాటు కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్ల ఫోటోలు వేయలేదని సమావేశానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ మహిళా కౌన్సిలర్లు సమావేశం నుంచి అలిగి వెళ్లిపోయారు .ఆలేరు పట్టణంలో మహిళా కాంగ్రెస్ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ మహిళా మున్సిపల్ చైర్మన్ ఫోటో నిర్వాహకులు పెట్టకపోవడంపై చైర్మన్ ను అవమానించినట్లేనని పలువురు విమర్శించారు. ఈ విషయంపై నిర్వహణ కార్యక్రమాన్ని తన నెత్తిన వేసుకొని సభా కార్యక్రమాలు కొనసాగించిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మను విలేకరులు వివరణ అడగగా ఇప్పటివరకు జరిగిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశాల్లో లోకల్ మున్సిపల్ చైర్మన్ ల ఫోటోలు వేయలేదని ఇక్కడ కూడా వేయలేదని రాష్ట్ర అధ్యక్షురాలు కూడా అదే విషయం తనుకు చెప్పారని వివరణ ఇచ్చారు .మున్సిపల్ మహిళ చైర్మన్ లది, కౌన్సిలర్ల ది, మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ లదీ వేరువేరుగా ఫ్లెక్సీలు కొట్టించి సమావేశ గార్డెన్ ఆవరణలో పెట్టినట్లు తెలిపారు. పట్టణంలో సమావేశం నిర్వహించి మున్సిపల్ చైర్ పర్సన్ ఫోటోను ఫ్లెక్సీ లో పెట్టకపోవడం సీరియస్ గా తీసుకున్న పలువురు నాయకులు ఈ విషయం ఎంపీ,ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దృష్టికి కూడా కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లినట్లు తెలిసింది .ఫ్లెక్సీ గొడవ ఎక్కడికి దారీ తీస్తుందో వేచి చూడాల్సిందే.



# కచ్చ కాలువ నిర్మాణ పనులు పరిశీలిన.

## ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కచ్చ కాలువ నిర్మాణ పనులను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలు ఎదురు చూస్తున్న కక్షకాలువ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు వేసిందన్నారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న కచ్చ కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు రెండు కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులను ప్రారంభించమన్నారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ కట్టబడి ఉందని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కచ కాలువ అసంపూర్తిగా ఉండడంతో వర్షాకాలంలో నీటి నిలువలు మురుగుపారుగల సమస్యలు ఏర్పడుతున్నాయని ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కచ కాలువ నిర్మాణం పూర్తయితే ఆలేరు పట్టణంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి ప్రజలకు ఎంతో ప్రయోజనం



చేరునుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కౌన్సిలర్ లు పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, వాన రాశి మరియమ్మ మార్క్, జూకంటి సంపత్, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, పోరెల్లా సతీష్, లోకేష్ ,మురళి, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సంస్కృతి ఉత్సవాలు జయప్రదం చేయండి



**నాంపల్లి, జూన్,12(ప్రజా జ్యోతి)**

:ప్రజా సంస్కృతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ప్రజా సంస్కృతి ఉత్సవాలలో భాగంగా కళాకారుల సర్వే గట్లమల్లేపల్లి, నాంపల్లి వృత్తి మరియు జానపద కళాకారులని పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 8 నుండి 20 వరకు ప్రజా సంస్కృత ఉత్సవాలు నిర్వహించాలని తెలిపారు. అంతరించిపోతున్న జానపద గ్రామీణ కలలను కాపాడుకోవడం, కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామాన ప్రజా సంస్కృతి ఉత్సవాలు నిర్వహించడం కళాకారుల కర్తవ్యంగా ముందుకెళ్లాలన్నారు. వృత్తి కళాకారులకు జీవన ఉపాధి కల్పించుట కొరకు కళాకారులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం గురుమూర్తి, కప్పెర లక్ష్మయ్య, ఎల్లేష్, సైదులు, యాదగిరి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# “బస్సు పునరుద్ధరించండి”.. రోడ్డెక్కిన విద్యార్థులు -- అధికారులకు కౌన్సిలర్ల వినతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి):**

ముక్తాపూర్--దిల్సుఖ్‌నగర్ మధ్య రద్దయిన బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం కౌన్సిలర్లు దిల్సుఖ్‌నగర్ డిపో మేనేజర్ సమతకు వినతిపత్రం అందజేశారు. బస్సు సర్వీసులు నిలిపివేయడంతో ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఇదిలా ఉండగా, ముక్తాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం నైట్




అవుట్ బస్సు రాకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు రోడ్డుపై ధర్నా నిర్వహించి బస్సు సేవలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, శ్రీరామ్ మంజుల లింగస్వామి, గుండ్ల రమేష్, వేణు, కారింగ్ శ్రీను, గుండ్ల కుమార్, మునుకుంట్ల బాలరత్నం, రాజు, గోదాస్ పాండు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ రాజకీయ భాగస్వామ్యాన్ని బలోపేతం

## మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాలి ఎర్రబెల్లి స్వర్ణ







**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

మహిళా రాజకీయ సాధికారిక కోసం మహిళా కాంగ్రెస్ తెలంగాణ పార్టీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ స్పష్టం చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ.జి మాధవి.టి అనురాధ అధ్యక్షతన ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఆలేరు దినేష్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ . ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య . భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి . తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ . ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో 33% శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డులపై సంతకాల సేకరణ చేసి ప్రధాని నరేంద్ర మోడీకి ఉత్తరాలు పంపించడం. ప్రస్తుతం ఉన్న లోకసభ స్థానాలలో 33% మహిళలకే కేటాయించాలని రాజకీయాలలో మహిళలకు సమచితన స్థానం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళా కాంగ్రెస్ పోరాటం సాగుతుందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఫల్యాలను లోకసభలో నాయకులు తీవ్రంగా ఖండించాలని ఈ సందర్భంగా అన్నారు. బిజెపి. బిఆర్ఎస్ చేసిన అరాచకాలను ప్రజల్లోకి తీసుకపోవాలని మహిళా కాంగ్రెస్ పాత్ర పెద్దదని ముఖ్య అతిథులు తెలిపారు. ఎస్ ఐ ఆర్ . బిఎల్ఎ. బి ఎల్ వో లు ప్రతి ఓటర్ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఓటు చోటు జరుగుతుందని అన్నారు.

మహిళా కాంగ్రెస్ స్టెంతన్ కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు. బంక సరళ. పార్వతమ్మ. బడికే ఇందిరా. శంభుల ఉష శ్రీ పి. శ్రీజ్యోతి స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు. జనరల్ సెక్రటరీలు. సెక్రటరీలు. జిల్లా కమిటీ మెంబర్లు బ్లాక్ అధ్యక్షులు. మండల అధ్యక్షులు. పట్టణ అధ్యక్షులు. గ్రామ శాఖ అధ్యక్షులు బూతు అధ్యక్షులు వారి వారి కమిటీ మెంబర్లతో భారీ ఎత్తున హాజరైనారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# “నేతన్న ఇంటికే టూరిస్టులు.. పోచంపల్లి చేనేతకు కొత్త ఊపు”

**భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సౌజన్యంతో టూరిస్ట్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ల ఆధ్వర్యంలో శుక్రవారం పోచంపల్లి టూరిజం భవనంలో చేనేత కళాకారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. పోచంపల్లికి వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులు చేనేత కళాకారుల ఇళ్లలో బస చేస్తూ వారి జీవన



విధానం, చేనేత తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేలా చేపట్టనున్న కార్యక్రమంపై కళాకారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా చేనేత సహాయ సంచాలకులు శ్రీనివాస్, టూరిజం కన్సల్టెంట్ సాహితి, డాక్టర్ జల్వంతి నాయుడు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ప్రతినిధులు, నాయకులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# పటేల్ గూడెంలో పలు కుటుంబాలకు పరామర్శ

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతడిని పరామర్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బండ జాంగిర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన నిలిగొండ నాగరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని కూడా పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత గౌడ్, గ్రామ సర్పంచ్ కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాంగిర్, గ్రామ ఉపసర్పంచ్ బయన్న, నాయకులు నల్ల సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



# యదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేటీకరణపై ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

## ప్రైవేటీకరించే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్

**మిర్యాలగూడ, జూన్ 12,( ప్రజాజ్యోతి):**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను ప్రైవేటీకరించే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో చేసిన విజ్ఞప్తిని గౌరవించి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మిర్యాలగూడ నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ సుమారు



రూ. 30,000 కోట్ల వ్యయంతో యదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు.

ఈ ప్లాంట్ కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మాత్రమే కాదని, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే మహత్తర ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నం చేయడం అంటే రాష్ట్ర ఆస్తులను, ప్రజల హక్కులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడమేనని మండిపడ్డారు. ప్లాంట్ నిర్మాణ సమయంలో స్థానిక ప్రజలు, రైతులు, గిరిజనులు సహకరించడానికి ప్రధాన కారణం తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకమేనని గుర్తు చేశారు. భూసేకరణలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగాభూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని, ఒక్క గిరిజన రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హడావుడిగా కేవలం కొద్దిమందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఇంకా సుమారు 700 మంది భూనిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, వారి న్యాయమైన




హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. కుటుంబంలో మగవారు లేని సందర్భాల్లో ఆడపిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అంతేకాకుండా దీనికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని బేఖాతరు చేసి అర్హులైన యువతులను పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, భూనిర్వాసితుల ఆశలను అడియాశలు చేసి ఇప్పుడు ప్రైవేటీకరణ పేరుతో వారి భవిష్యత్తును మరింత అంధకారంలోకి నెడుతోందని ధ్వజమెత్తారు. యదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు పూర్తిగా దెబ్బతింటాయని, భూనిర్వాసిత కుటుంబాల హక్కులు కాలరాయబడతాయన్నారు. ప్రజా ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. యదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, మిగిలిన 700 మంది భూనిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల హక్కులు, ప్రాంత ప్రయోజనాల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమిస్తుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హెచ్చరించారు. ఈ రోజు యదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిరసిస్తూ ప్లాంటు వద్ద నిర్వహించిన కార్యక్రమములోఎండి. యూసుఫ్ , కుందూరు వీరకోటి రెడ్డి,రాయికింది సైదులు, సోము సైది రెడ్డి, గుగులోతు వీరబాబు, కొండారపు బ్రదర్స్,కందుల నాగిరెడ్డి,కొనకంచి సత్యనారాయణ, బైరం గోపి, కోటయ్య, నర్సయ్య, రామావత్ వినోద్ నాయక్, బంగారు సైది రెడ్డి , ప్లాంటు పరిసర ప్రాంత ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ఎంపికలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మున్సిపల్ కౌన్సిలర్లు పాసికంటి సంపత్, బోట్ల సంపత్, శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి బిశరుదులు లేకుండా రాజకీయ ప్రలోభాలకు గురికాకుండా నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎవరైనా వచ్చి డబ్బులు అడిగిన వారి మాయమాటలకు మీరు మోసపోవద్దని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డమాను నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కాంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం

**హుజూర్ నగర్ జూన్ 12,(ప్రజా జ్యోతి)**

పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంగన్వాడి కేంద్రం 5 నందు శుక్రవారం టీచర్ ఆకుల రజని ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ యామిని అనే విద్యార్థినికి వారి తల్లిదండ్రులు మస్తాన్ సలీమా బంధుమిత్రుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీచర్ ఆకుల రజని మాట్లాడుతూ 30 నెలలు నిండిన ప్రతి చిన్నారిని అందుబాటులో ఉన్న అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటుగా పిల్లలకు ప్రత్యేక ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం మరియు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన



**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఆర్ బి ఎస్ కే ఆలేర్ టీం శుక్రవారం సందర్శించి పిల్లల కోసం స్పిన్నింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యం మరియు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం రీజనల్ వ్యాధుల నివారణ ఆవశ్యకత కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ, ఉప సర్పంచ్ కృష్ణ , పంచాయతీ కార్యదర్శి స్వాతి, డాక్టర్ జయంతు, అనుష, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, సిద్ధమ్మ,పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్

**హుజూర్ నగర్ జూన్ 12, (ప్రజా జ్యోతి)**

ఈనెల 20వ తారీఖున జరిగే మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాజీమార్గమే రాజమార్గమని, న్యాయవాదులందరూ జిల్లాలోనే ఎక్కువ మొత్తంలో కేసులు హుజూర్ నగర్ నుండి రాజీ అయ్యేవిధంగా సహకరించాలని, కేసులో కొట్లాడితే ఒక్కరు మాత్రమే గెలుస్తారని అదే రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని, సమయము మరియు డబ్బు ఆదా అవుతుందని కక్షి దారులకు నచ్చ జెప్పి రాజీచేయాలని కోరారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ శ్యాంసుందర్ మాట్లాడుతూ న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోని ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ చేసే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా శరీన్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల కేసులను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, కుక్కడపు సైదులు, ఏ జి పి బానోత్ సురేష్ నాయక్, నగేష్ రాథోడ్ , క్రీడల కార్యదర్శి అడవి రాముడు, మహిళా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మౌలాబి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బుడిగ నరేష్, నాగూర్ భాష, సైదా హుస్సేన్, సుందర్ రాఘవరావు, మీసాల అంజయ్య, శ్రీను నాయక్, శంకర్, మోహన్,, వీరు, బ్రహ్మాచారి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్,ఆయాల ఎంపిక ప్రక్రియ

**హుజూర్ నగర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు 259 దరఖాస్తులు వచ్చాయని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ తెలిపారు.ఆయా పోస్టులకు 51 దరఖాస్తులు,ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ ల పోస్టులకు 208 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ పోస్టులకు సంబంధించి ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు.నోటిఫికేషన్ లో పేర్కొన్న విధంగా ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల పోస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల ఎర్లీ చైల్డ్ ఉడ్ అండ్ ఎడ్యుకేషన్ కోర్సును తప్పనిసరిగా చేసి ఉండాలని తెలిపారు.మొదటగా ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రాధాన్యతను ఇస్తామని,లేనిపక్షంలో ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.కాగా హుజూర్ నగర్ మండల పరిధిలో గోపాలపురం,బూరుగడ్డ శ్రీనివాసపురం,లకారం,హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మల్లన్న నగర్,కనకదుర్గ ఆలయం వీధిలో గల ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులు ఉన్నాయని తెలిపారు.



# మున్సిపల్ చైర్మన్ బాలమణి కి పుష్పగుచ్ఛం అందజేత



**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ దంపతులకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జూకంటి సంపత్, వాన రాశి మరియమ్మ మార్క్, ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, కోఆప్షన్ నెంబర్ సమంత, తదితరులు పాల్గొన్నారు

## సెలవు రోజుల్లోనూ 'దోస్త్'అడ్మిషన్లు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు**

హుజూర్ నగర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)

సెలవు రోజుల్లోనూ దోస్త్ అడ్మిషన్లు కొనసాగుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు తెలిపారు. శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లు వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు జూన్ 15 చివరి తేదీ అని గుర్తు చేశారు. సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థుల సౌకర్యార్థం శని, ఆదివారాలు సెలవు రోజులు అయినప్పటికీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులందరూ గడువు ముగిసేలోగా కళాశాలను సందర్శించి అడ్మిషన్లు పొందాలని కోరారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆర్‌బీఐ అధికారులు

**భువనగిరి, జూన్ 12(ప్రజా జ్యోతి న్యూస్):**

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అధికారులు విద్యార్థులకు సూచించారు. ఆర్‌బీఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం, యాదాద్రి భువనగిరి లీడ్ బ్యాంక్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరిలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన "ఈ-బాట్" అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు డిజిటల్ చెల్లింపులు, యూపీఐ వినియోగం, సురక్షిత ఆన్‌లైన్ బ్యాంకింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఓటీపీలు, పాస్‌వర్డ్లు, పిన్ నంబర్లు వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించడం వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌బీఐ అధికారులు అనుపమ శిండే, మనోజ్ కుమార్ గరిపల్లి, లీడ్ బ్యాంక్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్లు సాయి కుమార్, అనిల్, నరేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం





**పెన్ పహాడ్, జూన్ 12 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పెద్దగారకుంట తండాలో బొడ్రాయి పండుగ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ముగిసింది. ఆరు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా విజేత జట్లకు దాతలు సమకూర్చిన నగదు బహుమతులను అతిథుల సమక్షంలో ఘనంగా ప్రధానం చేశారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన నేరేడుచర్ల టీంకు దాత బి. హనుమంత్ అందించిన రూ. 12,000 నగదును అందజేశారు. ద్వితీయ బహుమతి సాధించిన పెద్దగారకుంట తండా టీంకు దాత డి. సూర్యం అందించిన రూ. 8,000 నగదును, తృతీయ బహుమతి సాధించిన ఎస్ ఎస్ కే సూర్యాపేట టీంకు దాత, గ్రామ సర్పంచ్ ధరావత్ వసంత-శ్రీను అందించిన రూ. 6,000 నగదును బహూకరించారు. అలాగే నాల్గవ బహుమతి సాధించిన న్యూ బంజారా హిల్స్ తండా టీంకు దాత, ఉపసర్పంచ్ బాణోతు భిక్షం అందించిన రూ. 3,000 నగదును అందజేశారు. టీ షర్ట్స్,కిట్లు సమకూర్చిన దాత నరసింహ నాయక్.ఈ ముగింపు కార్యక్రమంలో వసంత శ్రీను, ఉప సర్పంచ్ బాణోతు భిక్షం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ, బాణోతు కేశ, మాలోతు పిక్లా, నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ఈ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఐక్యత, క్రమశిక్షణ, మరియు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్లమ్మ తల్లి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య

**ఆలేరు జూన్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి మొక్కులు సమర్పించి నైవేద్యం పెట్టారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మ, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్,నాయకులు నీలం వెంకటస్వామి, మల్లెల శ్రీకాంత్, వట్టిపెల్లి శ్రీనివాస్, కూలసిద్ధులు, తదితరులు పాల్గొన్నారు

